**TELUGU TELANGANA (189)**
**Class - XII Session 2023-24**
**MARKING SCHEME**

**TIME:3 Hours** **MAX. MARKS - 80**

భాగం–అ (Part-A)
(అపరిచిత గద్యాంశముల విభాగం)

1. ఇందులో రెండు గద్యాంశములు ఇవ్వబడుతాయి. యేదేని ఒక గద్యాంశమును ఎంచుకొని జవాబులు రాయాలి . ఒక్కొక్క గద్యం లో అయిదు ప్రశలు ఉంటాయి. ఒక్క ప్రశ్నకు ఒక్క మార్కు చొప్పున మొత్తం అయిదు మార్కులు. 5X 1= 5

మొదటి గద్యాంశము జవాబులు

I. దివిలె పండగ యే ప్రాంతలో జరుపబడుతుంది?
Ans.: A. తెలంగాణ

II. బలి పాఢ్యమి నాడు ఎవరిని ఆర్చిస్తారు?
Ans.: C. పితృ దేవతలను

III. దీపావళి నాడు ఎవరిని పూజిస్తారు?
Ans.: C. లక్ష్మి

IV. తులసీ వ్రతం ఎపుడు జరుగుతుంది?
Ans.: C. శుద్ధ ద్వాదశి నాడు

V. దేవ దానవులు ఏమి చేశారు?
Ans.: C. అమృత మదనం చేశారు

రెండవ గద్యాంశము జవాబులు

VI. ఆముక్త మాల్యదకు మరొక పేరు యేమిటి?
Ans.: A) విష్ణు చిత్తీయము

VII. "ద" అను శబ్దము పై గద్యాంశములో యే అర్ధముతో నున్నది?
Ans.: A) ఇచ్చునది

VIII. ఆముక్త మాల్యద ఎవరు రచించారు?
Ans.: C) శ్రీ కృష్ణ దేవరాయలు

IX. ఆముక్తమాల్యద యే సాహిత్య ప్రక్రియ?
Ans.: B) ప్రబంధం

X. వైష్ణవ మత ప్రచారకులు ఎందరు?

Ans.: B) 12

(పరిచిత పద్య, గద్యాంశ విభాగము)

2. **a)** ఇందులోముందుగా పద్య భాగంనుండి పద్యాంశము ఉంటుంది. పద్యమును చదివి సరియైన సమాధనములను రాయాలి. మొత్తం అయిదు ప్రశ్నలు ఉంటాయి. ఒక్కొక్క ప్రశ్నకు ఒక్క మార్కు చొప్పున మొత్తం 5 మార్కులు. 5X1=5

పరిచిత పద్యం ప్రశ్నలు –జవాబులు

I. కోకిల దేనికోసం ఎదురు చూడదు?
Ans.: A. బస్సు

II. కోకిల దేని పై వాలుతుంది?
Ans.: B. చార్ మీనార్

III. ఈ పద్యములో ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు?
Ans.: B. కవి కోకిలతో

IV. కోకిల దేనిపై కాలూనుతుంది?
Ans.: C. నౌబత్ పహాడ్

V. ఈ పద్యం యొక్క పాఠ్యాంశం రచించిన కవి ఎవరు?
Ans.: D. కనపర్తి రామచంద్రాచార్యులు

**b)** ఇందులోగద్య భాగంనుండి గద్యాంశము ఉంటుంది. గద్యమును చదివి సరియైన సమాధనములను రాయాలి. మొత్తంఅయిదు ప్రశ్నలు ఉంటాయి. ఒక్కొక్క ప్రశ్నకు ఒక్క మార్కు చొప్పున మొత్తం 5 మార్కులు. 5X1=5

పరిచిత గద్యం ప్రశ్నలు –జవాబులు

I. సుందర హృదయాల నుండి యేమి ప్రభవిస్తుంది?
Ans.: B. సృజనాత్మకత

II. సృజనాత్మకత అనేది -
Ans.: A. కొత్తదనాన్ని అంగీకరించడం

III. మన అత్యంత విలువైన ఆస్తి యేది?
Ans.: C. ఆలో చించడం

IV. యేది సౌభాగ్యం కొని తెస్తుంది?

Ans.: B. కార్యశీల విజ్ఞానం
V. ఈ గద్యం యే పాఠ్య భాగం లోనిది?
Ans.: D. సృజన శీలత

## భాగం–ఆ PART–B
(వ్యాకరణ విభాగం)

3. **a) అలంకారం**

ఇందులో ఇవ్వబడిన అలంకార సంబంధిత మైన మొత్తం ఏడు ప్రశ్నలు ఉంటాయి. అయిదు ప్రశ్నలకు జవాబులు రాయాలి. ఒక్క ప్రశ్నకు ఒక్క మార్కు చొప్పున మొత్తం 5 మార్కులు. 5X1=5

అలంకారం జవాబులు

I. ఆమె ముఖం చంద్ర బింబం వలె ఉన్నది- అన్న వాక్యం నందు గల అలంకారం యేది?
Ans.: A. ఉపమ

II. ఆ నగరమందలి మేడలు ఆకాశం అంటుచున్నవి –ఈ వాక్యంలో గల అలంకారం యేది?
Ans.: C. అతిశయోక్తి

III. సమాన ధర్మం అనగానేమి?
Ans.: C. ఉపమేయములోను, ఉపమానములోను సమానముగా ఉన్న లక్షణము లేక ధర్మము

IV. ఉపమానం అనగానేమి?
Ans.: B. పోల్చడానికి ఎంచుకున్న విషయము

V. గోరంతలు కొండంతలుగా చేసి చెప్పు అలంకారం ఏది?
Ans.: C. అతిశయోక్తి

VI. హనుమంతుడు సముద్రమును లాంఘించెను. మాహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా –ఈ వాక్యం నందు విశేషం తెలుపండి.
Ans.: A. హనుమంతుడు సముద్రమును లాంఘించెను
VII. శ్లేషాలంకార లక్షణం తెలపండి
Ans.: A. అనేక అర్థాలకు ఆశ్రయ మైంది శ్లేషాలంకారం.

**b) ఛందస్సు**

ఇందులో ఇవ్వబడిన ఛందస్సు సంబంధిత మైన మొత్తం ఏడు ప్రశ్నలు ఉంటాయి. అయిదు ప్రశ్నలకు జవాబులు రాయాలి. ఒక్క ప్రశ్నకు ఒక్క మార్కు చొప్పున మొత్తం 5 మార్కులు. 5X1=5

నానా దేశ నివాసులైన జనులానందంబు సంధిల్ల సు

ఛందస్సు జవాబులు

I. పై పద్యము నందు గణములేవి?
Ans.: A. మ స జ స త త గ

II. పై పద్యము యే చందస్సుకు చెందినది.
Ans.: B. శార్దూలం

III. పై పద్య పాదము నందు యతి ఎన్నవ అక్షరం?
Ans.: D. 13

IV. సీస పద్యం లో ప్రతి పాదం లో ఎన్ని గణాలు ఉంటాయి
Ans.: D. 8

V. ఇన గణత్రయంబు ఇంద్రద్వయంబు హంస పంచకంబు -----ఇది యే పద్య లక్షణము
Ans.: A. ఆటవెలది

VI. తేటగీతిలో గణాలు తెలుపండి.
Ans.: B. ప్రతి పాదానికి ఒక సూర్య గణం రెండు ఇంద్ర గణాలు. రెండు సూర్య గణాలు

VII. తేటగీతిలో ప్రాస ఎన్నవ అక్షరం
Ans.: C. ప్రాస ఉండదు

**భాగం ఇ –PART C**

(ప్రధాన వాచకం)

4. **A. పద్య భాగం**

**a)** ఇందులో రెండు పద్యాలు ఇవ్వ బడుతాయి. ఒక పద్యానికి అన్వయ క్రమం లో ప్రతిపదార్థం రాయాలి. 1X6=6

- ప్రతిపదార్థంలో కవి పేరు, గ్రహించబడిన గ్రంధము మరియు పాఠం యొక్క పేర్లు రాస్తే - 1మా
- ప్రతి పదార్థం అన్వయపూర్వకంగా రాస్తే - 5మా

'సారపు ధర్మమున్ విమల సత్యముఁ బాపముచేత బొంకుచేఁ
బారముఁ బొందలేక చెడఁ బాఱినదైన యవస్థ దక్షు లే
వ్వార లుపేక్ష సేసి రది వారల చేటగుఁగాని ధర్మని

స్తారక మయ్యు సత్యశుభ దాయక మయ్యును దైవ ముండెడున్!

Ans.: కవి పేరు తిక్కన సోమయాజి, మాహాభారతం, ఉద్యోగపర్వం, తృతీయాశ్వాసం, శ్రీకృష్ణ రాయబారం – 1మా
ప్రతి పదార్థం అన్వయ పూర్వకంగా రాస్తే - 5 మా.

| | | |
|---|---|---|
| సారపు ధర్మము | = | శ్రేష్ఠ మైన ధర్మము |
| విమల సత్యము | = | స్వచ్ఛమైన సత్యము |
| పాపము చేత | = | దురితము చేత |
| బొంకు చేన్ | = | అబద్ధము చేత |
| పారమున్+పొంద+లేక | = | గట్టుచేర లేక |
| చెడన్ +పారినది+ ఐన+అవస్థన్ | = | చెడడానికి సిద్ధంగా ఉన్నదశలో |
| దక్షులు | = | సమర్థులు |
| ఏ+వారలు | = | ఎవ్వరూ |
| ఉపేక్ష చేసిరి | = | ఉపేక్ష చేస్తారో |
| అది | = | అట్లా ఒప్పుకరించటం |
| వారల్+ చేటగున్ | = | వారికే చేటు కలిగుతుంది |
| ధర్మ నిస్తారకముయ్యున్ | = | ధర్మము ఉద్ధరించేదిగా |
| సత్య శుభదాయకుము+ అయ్యూన్ | = | సత్యము కలిగించునదిగా |
| దైవముండెడున్ | = | దైవము ఉండును |

## లేదా

వీరును వారుఁ బండితులు విక్రమవంతులు, బాహుగర్వదు
`ర్వారులు; పూని రిత్త బవరంబున నాఁడి జావఁబోవ నె
ట్లూరక యుండవచ్చుఁ? గడు నొప్పెడు మేనులు వాఁడి కైదువుల్
గూరఁగ నాటినం బుడమిఁ గూలుట కక్కట !యోర్వవచ్చునే?

Ans.: కవి పేరు తిక్కన సోమయాజి, మాహాభారతం, ఉద్యోగపర్వం, తృతీయాశ్వాసం, శ్రీకృష్ణ రాయబారం – 1మా
ప్రతి పదార్థం అన్వయ పూర్వకంగా రాస్తే - 5 మా.

| | | |
|---|---|---|
| వీరును | = | ఈ కౌరవులు |
| వారును | = | ఆ పాండవులు |
| పండితులు | = | చదువు సాము నేర్చినవారు |

| | | |
|---|---|---|
| విక్రమవంతులు | = | పరాక్రమం కలవారు |
| బాహూ గర్వ దుర్వారులు | = | భుజబలం చేత అడ్డగించరానివాళ్లు |
| పూని | = | పూనుకొని |
| రిత్త బవరంబున | = | వ్యర్థమైన సమరములో |
| ఆరడిన్ | = | వ్యర్థంగా |
| చావన్ +పోవన్ | = | మరణించడానికి సిద్ధపడగా |
| ఎట్లు+ఊరక+ఉండ+వచ్చున్ | = | నివారించక మౌనంగా ఎట్లా ఉండవచ్చు |
| వాడి కైదువులు | = | పదునైన ఆయుధాలు,బాణాలు |
| కూరగా నాటినన్ | = | దూసుకుపోయేట్లు గుచ్చుకొని పోగా |
| కడున్ | = | మిక్కిలి |
| ఒప్పైన మేనుల్ | = | సుకుమారమైన్ శరీరములు |
| పుడమిని కూలుటన్ | = | నేలపై త్రేళ్ళుటకు |
| అక్కట | = | అయ్యో! |
| ఓర్వవచ్చునా? | = | సహించవచ్చునా? |

**b)** రెండు ప్రశ్నలలో <u>ఒకదానికి</u> వంద పదాలలో సరియైన జవాబులు రాయాలి.

1 X 5= 05

- ❖ పాఠం పేరు, రచయిత /రచయిత్రి పేరు –1 మా
- ❖ విష యమునకు - 3మా
- ❖ శైలి - 1 మా

I. Ans.: భగీరథ ప్రయత్నం – మోతులూరి పండరీ నాథరావు - శ్రీమత్ పండరీ నాథ రామాయణం – బాలకాండ ద్వితీయాశ్వాసం – భగీరథుని తీవ్రమైన తపస్సు, బ్రహ్మ ప్రత్యక్షం కావడము, గంగ నేలపైకి వచ్చుటకు కోరడం – గంగను భరించుట గురించి ప్రశ్నించుట – శివుని కైతపము చేయుట - దుష్కర తపస్సు - శివప్రత్యక్షం – గంగా ప్రవాహం – శివుని పాతాళానికి తోక్కే ప్రయత్నము, గంగా – జహ్నుముని ఆశ్రమంను ముంచుట.

II. Ans.: కవి పరిపరిచయము - నేపథ్యము – ఏడు ప్రవాహాలుగా ప్రయాణము - సాగర భస్మరాశుల పైన ప్రవహించుట ............. ఈ క్రమంలో రెండు ప్రశ్నలకు తదనుగుణంగా సమాధానము ఉండాలి.

- ❖ ప్రతి ప్రశ్నలో తప్పక పాఠం పేరు, రచయిత పేరు చెబుతూ, విషయాన్ని చెప్పాలి.
- ❖ పాఠం పేరు, రచయిత/కవి వివరాలకు – 1 మార్కు,
- ❖ విషయానికి – 3 మార్కు, శైలికి – ఒక మార్కులు. భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అరమార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

**c)** ఇవ్వబడిన అయిదు ప్రశ్నల నుండి <u>మూడింటికి</u> ఒకే వాక్యంలో సమాధానమును రాయాలి. సరి అయిన సమాధానమునకు ఒక మార్కు చొప్పున - మూడు మార్కులు. 3 X 1=3

<u>జవాబులు</u>

I. నైమిశారణ్యం

II. వచన కవితా ప్రవీణ్

III. జాతీయ గీతంలా

IV. కాకులు

V. పచ్చని చెట్టు

**B. గద్య భాగం**

**a)** ఇవ్వబడిన నాలుగు ప్రశ్నల నుండి <u>రెండింటికి</u> వంద పదాలలో సమాధానములను రాయాలి. 5 X 2=10

- ❖ పాఠం పేరు, రచయిత /రచయిత్రి పేరు –1 మా
- ❖ విష యమునకు - 3మా
- ❖ శైలి - 1 మా

I. మిత్ర లాభం– పరవస్తు చిన్నయ్య సూరి – నీతి చంద్రిక – ముసలిగద్ద

II. పిల్లి కథ – కాకి జింక కథ;

III. తెలంగాన సాహితి వికాసం – డా" దేవులపల్లి రామానుజారావు – సాహిత్యోపన్యాసాలు – ఉర్దూ, ఫారసీ భాషల ప్రభావం – శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం, హనుమకొండలో రాజరాజ నరేంద్ర భాషానిలయం, వరంగల్లులో శబ్దానుశాసనాంధ్ర భాషా నిలయం

IV. రచయిత పరిచయము కొమర్రాజు గారి విజ్ఞాన చంద్రికా మండలి స్థాపితం మొదలగు అంశాలు సమాధానాలలో ఉండాలి.

- ❖ ప్రతి ప్రశ్నలో తప్పక పాఠం పేరు, రచయిత పేరు చెబుతూ, విషయాన్ని చెప్పాలి.
- ❖ పాఠం పేరు, రచయిత/కవి వివరాలకు – 1 మార్కు,
- ❖ విషయానికి – 3 మార్కులు ,
- ❖ శైలికి – ఒక మార్కు.
- ❖ భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అరమార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

**b)** ఇవ్వబడిన నాలుగు ప్రశ్నలనుండి మూడు ప్రశ్నలకు వాక్యంలో సమాధానమును రాయాలి. సరి అయిన సమాధానము నకు ఒక మార్కు చొప్పున మూడు మార్కులు. 3 X 1=3

<u>జవాబులు:</u>

I. ఏ.పి జె . అబ్దుల్ కలాం
II. అవూల్ ఫకీర్ జైను లాబ్దీన్ అబ్దుల్ కలాం
III. ఏ.పి జె . అబ్దుల్ కలాం
IV. రాయల్ సొసైటీ ఆఫ్ లండన్

**C. ఉపవాచకం –యాత్రా రచన :** ఇవ్వబడిన రెండు ప్రశ్నలనుండి ఒక దానికి నూటా ఇరవై పదాలలో సమాధానమును రాయాలి. 1X 6=6

- ❖ రచయితపేరు –వివరాలు, యాత్రా రచన పేరు - 2 మా
- ❖ విషయ వివరణకు - 4మా
- ❖ భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అరమార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

I. ముద్దు రామాకృష్ణయ్య – నా ప్రథమ విదేశయాత్ర –విద్యావేత్త –వివిధ దేశాలపర్యాటకుడు – డైరీల ఆధారంగా – 18 అక్టోబర్ 1907 లో మంతని లో జననము. తండ్రి ఆదిలాబాద్ జిల్లాలో తాండూర్ లో టీచర్. 1936 లో కోహీరు కు వెళ్ళుట ఇంగ్లాండ్ కు వెళ్లాలని ప్రయత్నము – స్కాలర్ షిప్ కై దరఖాస్తు – సాలార్జంగ్ సాయపడక పోవుట – ధన్ రాజ్ – ప్రతాప్ రాజ్ సమ్మతించకుండుట.

II. రచయిత పరిచయము – ప్రభుత్వంకు అప్పుకై అర్జీ – గిరివీ కోరుట – తాండ్ర నరసింహారెడ్డి బండ్ ఇక్కుట – ప్రభుత్వ తిరస్కారము – ఉస్మానాబాద్ బదిలీ – ఈశ్వరునితో మొర – దరఖాస్తు చేయుట – ఫైలు క్లోస్; పాలీస్లు కుదువబెట్టినా డబ్బురాకపోవడం – హమీదు గారి సిఫార్సు– విష్ణుదాస్ గారికి డబ్బు వేయుట – విష్ణుదాస్ చిరాకు పాడుట – పాస్ పోర్ట్ దొరుకుట – చివరికి డబ్బు సమస్య –మిగిలిన ప్రయాణానికి డబ్బు దొరికి సమస్య తీరుట. వంటి సమాచారము వివరణాత్మకంగా ఉండాలి.

## భాగం ఈ – PART-D

### సాహిత్య చరిత్ర

5. ఇవ్వబడిననాలుగు ప్రశ్నలనుండి రెండింటికి నూరు పదాలలో సమాధానమును రాయండి. 2X 5=10

- ❖ కవి జీవితం గురించి - 1 మార్కు
- ❖ కవి యేవేని రెండు రచనలు అయినా పేరుకొంటే – 1 మార్కు
- ❖ కవి రాసిన ఒక గ్రంధం నుండి కొన్ని కవితలను లేదా ఒకటి రెండు పద్యాలు ఉదాహరిస్తూ విషయ వివరణ చేస్తే – 3 మార్కులు
- ❖ భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అరమార్కు కన్నా ఎక్కువ తీయరాదు

I. అల్లసాని పెద్దన అల్లిక జిగిబిగి వివరించండి.
అల్లసాని పెద్దన – అష్టదిగ్గజ ప్రథమ కవి – మను చరిత్ర రచన – స్వారోచిషా మను సంభవం ఆంధ్ర కవితాపితామహుడు – అల్లిక జిగిబిగి – కాంతి, కూర్పు – అటజని కాంచె . . పద్యాన్ని వివరించడము.

II. ధూర్జటి కాలం, జీవిత చరిత్ర, శ్రీ కాళహస్తీశ్వర శతకం, శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం రచనలను పేర్కొనడం – రాజుల్ మత్తుల్, కొడుకులు పుట్టరటంచు వంటి పద్యాలను ఉదాహరిస్తూ సామాజిక స్పృహ, రాజనిరసన, మూఢనమ్మకాలను త్రోసిపుచ్చుట వంటి భావాలతో సమాధానం ఉండాలి.

III. శ్రీశ్రీ కాలం, జీవిత విశేషాలు
శ్రీశ్రీ గారి,మహాప్రస్థానం,ఖడ్గ సృష్టి, అనంతం,సిప్రాలి,సిరిసిరిమువ్వ వంటి రచనలు పేర్కొంటే, నేను సైతం, పొలాలన్నీ, ఆనందం ఆర్ణవమైతే వంటి రచనలు అందులో సామాజిక స్పృహ, అభ్యుదయభావాలు, అట్టడుగు వర్గాల, దీనుల, హీనుల ఆక్రందనలు వంటి వాటిని స్పృషిస్తే, వచన కవితల్లోని ఆత్మను వివరంగా తెలిపితే, సినిమా పాటల గురించి చర్చిస్తే సమాధానము అవుతుంది.

IV. దాశరథి – 22, జూలై 1925, వరంగల్ జిల్లా చినగూడూరు– తల్లి వెంకటమ్మ, తండ్రి రంగాచార్యులు – తిమిరంతో సమరం, పునరణవం, మహా ఆంధ్రోదయం, గాలిబుగీతాలు, రుద్రవీణ, అగ్నిధార అమృతాభిషేకంరచనల రచయితగా పరిచయం, కేంద్ర సాహిత్య ఆకాడమీ అవార్డు – మహా అభ్యుదయ చక్రవర్తి బిరుదులు – నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం, సినీపాటల ప్రయాణం - ఇత్యాది సంఘటనలు ఉండాలి

## <u>భాగం ఉ – PART-E</u>

<u>సృజనాత్మక రచన</u>

6. **A. యేదేని ఒక దానికి సంభాషణ రాయాలి**. 01X 6= 06

I. ఒక సామాన్యుడు తన సైకిల్ పోయిందని పోలీస్స్టేషన్ కు వెళ్ళడం, సర్కిల్ ఇన్ స్పెక్టర్ కు ఫిర్యాదు ఇవ్వడము .....

II. ప్రిన్సిపాల్, విద్యార్థి మధ్య సంభాషణ – మైగ్రేషన్ సర్టిఫికెట్ – బోనఫైడ్ – ఇతర విద్యాలయం లో చేరుట ఇచ్చిన పదాల ఆధారంగా కనీసం పన్నెండు వాక్యాల సంభాష రాయాలి. వాక్యాలు సరళంగా, విరామ చిహ్నాలు ఉపయోగిస్తూ, సంభాషణా ధోరణిలో ఉండాలి

భాషకు 1 మా, సంభాషణలకు 4 మా,శైలి కి 1మా

**B. అనువదించాలి.** 01X 6= 06

- ❖ మక్కికి మక్కిగా కాకుండ , పేరా మొత్తం చదివి అందులో ఉన్న భా వాన్ని తన స్వంత భాషలో రాయాలి. కొత్తవి రాయకూడదు. ఉన్న భావం పోకూడదు. ప్రతి అంశం రావాలి. ఆత్మ చెడకూడదు. అలా రాస్తే - 5 మా
- ❖ భాషా శైలికి - 1 మా

**<u>అనువాదం</u>–**

పిచ్చుక అనేది ప్రపంచవ్యాప్తంగా కనిపించే ఒక చిన్న పక్షి. అనేక రకాల పిచ్చుకలు ఉన్నాయి. పిచ్చుకలు నాలుగు నుంచి ఆరు అంగుళాల పొడవు మాత్రమే ఉంటాయి. చాలా మంది వాటి  అందమైన పాటను అభినందిస్తుంటారు.  పిచ్చుకలు తమ గూళ్ళను తక్కువ ప్రదేశాలలో నిర్మించడానికి ఇష్టపడతాయి-సాధారణంగా నేలపై, గడ్డి గుబ్బలు, తక్కువ చెట్లు మరియు తక్కువ పొదలు ఉన్న ప్రదేశాలలో ఉంటాయి. నగరాల్లో అవి  తమ గూళ్ళను మూలలలో ,రంధ్రాలలో  నిర్మిస్తాయి. ఇవి చాలా అరుదుగా ఎత్తైన ప్రదేశాలలో తమ గూళ్ళను నిర్మించుకుంటాయి. ఇవి కొమ్మలు, గడ్డి మరియు మొక్కల ఫైబర్‌లతో తమ గూళ్ళను నిర్మిస్తాయి. వాటి  గూళ్ళు సాధారణంగా చిన్నవి మరియు బాగా నిర్మించిన నిర్మాణాలు.

ఆడ పిచ్చుకలు ఒకేసారి నాలుగు నుంచి ఆరు గుడ్లు పెడతాయి. గుడ్లు ఎర్రటి గోధుమ రంగు మచ్చలతో తెల్లగా ఉంటాయి. ఇవి పదకొండు నుండి పద్నాలుగు రోజుల మధ్య పొదుగుతాయి. ఆడ మరియు మగ ఇద్దరూ పిల్లల కోసం శ్రద్ధ వహిస్తారు. పొదిగిన తర్వాత కీటకాలను పిల్లలకు ఆహారంగా ఇస్తారు. పిచ్చుకలు  పెద్ద పాదాలను గింజలు గోకడం కోసం ఉపయోగిస్తాయి. పెద్ద పిచ్చుకలు ప్రధానంగా విత్తనాలను తింటాయి. పిచ్చుకలు దాదాపు ప్రతిచోటా కనిపిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ప్రజలు ఈ ఆహ్లాదకరమైన పక్షులను చూసి ఆనందిస్తారు.

*******